సాక్షి

శెట్టి శివ, గుమ్మడి నాగేశ్వరరావు, సభ్యులు వాల్మీకి కళాకారుల్ని సత్కరించారు.

# 15 ఏళ్ల సమస్యకు ఆపరేషన్‌తో విముక్తి

## 70 ఏళ్ల వృద్ధుడికి అరుదైన ఆపరేషన్

**గుంటూరు మెడికల్:** రెండు మోకాళ్లలో తీవ్రమైన నొప్పులతో 15 సంవత్సరాలుగా బాధపడుతున్న 70 ఏళ్ల వృద్ధుడికి అరుదైన, క్లిష్టమైన ఆపరేషన్ చేసి నొప్పి మాయం చేశామని శ్రీరామచంద్ర జాయింట్ రీ ప్లేస్‌మెంట్ సెంటర్‌కు చెందిన సర్జన్ డాక్టర్ పోట్ల శివయ్య చెప్పారు. స్థానిక డొంక రోడ్డులోని ఆస్పత్రిలో శనివారం జరిగినవిలేకరుల సమావేశంలో ఆపరేషన్ వివరాలను ఆయన వెల్లడించారు. బాపట్ల జిల్లా కొలగానివారిపాలేనికి చెందిన 70 ఏళ్ల దాడి వెంకటేశ్వర్లు 15 ఏళ్లుగా రెండు మోకాళ్లలో తీవ్రమైన నొప్పులతో బాధపడుతూ, నడవలేక మంచానికే పరిమితమయినట్లు తెలిపారు. కుడి మోకాలు లోపల 40 డిగ్రీలు, ఎడమ మోకాలు 50 డిగ్రీలు వెలుపలకు వంగిపోయి ఉన్నట్లు వెల్లడించారు. వైద్య పరిభాషలో ఈ వ్యాధిని ‘ విండ్ స్వైప్ డిఫార్మిటీ ’ అంటారన్నారు. పలువురు వైద్యులను కలిసినా నొప్పి తగ్గక, తమ ఆస్పత్రికి 2023 నవంబర్‌లో వచ్చినట్లు చెప్పారు. పరీక్షలు చేసి, నవంబర్ 27 కుడి మోకీలు మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా చేశామన్నారు. మరలా 2024 జనవరి 23న అమెరికా నుంచి ప్రత్యేకంగా దిగుమతి చేసుకున్న ఇంప్లాంట్స్‌తో ఎడమ మోకీలుకు సుమారు ఐదు గంటల సేపు ఆపరేషన్ చేసి నొప్పి, ఒంకర, ఇతర సమస్యలు లేకుండా చేశామని వివరించారు. సమస్యలు లేకపోవడంతో శనివారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు.

Date: 28/01/2024, Edition: Guntur(Guntur East), Page: 9
Source : https://epaperapp.sakshi.com/